శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

ప్రతిష్టాత్మకంగా కలెక్టర్ల కాన్ఫరెన్సు

- కలెక్టర్స్ కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, హిమాన్షు శుక్లా - జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల

నెల్లూరు కలక్టరేట్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కలెక్టర్ల కాన్ఫరెన్సును రాష్ట్ర సచివాలయంలో 2వ రోజు జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో శాంతిభద్రతల అంశంపై ఎస్పీలు, కలెక్టర్లతో సీఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజితా వేజెండ్ల. పాల్గొన్నారు. అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 4వ కలెక్టర్ల కాన్ఫరెన్సు నిర్వహించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ కాన్ఫరెన్సులో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చేపట్టాల్సిన విధివిధానాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మార్గదర్శనంలో రాష్ట్ర ప్రగతికి కాన్ఫరెన్సులో చర్చించిన పలు అంశాలను క్రిందిస్థాయి అధికారులకు నేరుగా తెలిసేలా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్సు ద్వారా వీక్షించారు.

అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతహీ సేవ - కార్యక్రమాల పై సమీక్ష

నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ ఈనెల 17 వ తేదీ బుధవారం నుంచి అక్టోబర్ 2 వరకు జరుగు స్వచ్ఛతహీ సేవ కు సంబంధించి చేపట్టనున్న కార్యక్రమాల అమలు పై వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో సమీక్షించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం జరిగిన ఈ సమీక్ష సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ రేపు ఉదయం 8 గంటలకు వి.ఆర్.సి కూడలి నుంచి గాంధీ బొమ్మ గాంధీ బొమ్మ నుంచి వి.ఆర్.సి కూడలి వరకు ర్యాలీ జరుగుతుందని ప్రకటించారు. రేపటి నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు నగర వ్యాప్తంగా చేపట్టనున్న కార్యక్రమాల గురించి హాజరైన అధికారులకు తెలియజేశారు. బుధవారం నిర్వహించనున్న ర్యాలీలో అన్ని విభాగాల అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుజాత, నగరపాలక సంస్థ అధికారులు, మెప్మా, జిల్లా విద్యాశాఖ, పోలీసు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోటి.8 లక్షలతో శంకుస్థాపనలో,ప్రారంభోత్సవాలు : ఎమ్మెల్యే

వెంకటాచలం, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త : వెంకటాచలం మండలంలోని చెమ్ముడుగుంట పంచాయతీలోని గురాన్ పూరు, నక్కల కాలనీ,పవన్ కాలనీ చెమ్ముడు గుంట గ్రామాల్లో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోటి 8 లక్షల అభివృద్ధి పనులు, సిమెంట్ రోడ్డు,సైడ్ కాలువలు ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో వేసిన సిసి రోడ్లు,సైడ్ కాలువలు నాసిరకంగా నిర్మించడంతో పూర్తిగా డెబ్బ తిన్నాయన్నారు.గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వేసిన సిమెంట్ రోడ్లు నేటికి చెక్కు చెదర్లేదన్నారు.టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు.ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రైతుల విషయంలో వ్యవసాయ పనులకు యూరియా తగ్గించి వాడుకోవాలని తద్వారా ఒక బస్తా యూరియాకు 800 రూ రైతుల ఖాతా లో జమ చేయటం జరుగుతందన్నారు.యూరియా అధికంగా వాడడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వ పథకాలు గ్రామాల అభివృద్ధి విషయంగా కలెక్టర్లకు పలు సూచనలు చేశారన్నారు.రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు ఎదాడి కాలంలోనే పూర్తి చేశామన్నారు.గ్రామాల అభివృద్ధి కేసం ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు.ఎమ్మెల్యే చెముడుగుంట రాకకు సంబంధంగా కుంకాల దశరథ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి గ్రామస్థులు,మహిళలు ఘణంగా స్వాగతం పలికారు. ఎంపీడీవో కల్పణ,డిప్యూటీ ఎమ్మార్వో విజయ్,నాయకులు మండల కన్వీనర్ రాధా రెడ్డి చవటపాలెం పిఎస్సీ చైర్మన్ రాధాకృష్ణ నాయుడు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బొమ్మి సురేంద్ర,కుంచా రమేష్,అశోక్,మధురెడ్డి,మండలంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్బన్ 2.0 (అంగీకార్ ప్రోగ్రాం 2025) కరపత్రం ఆవిష్కరణ

నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 (అంగీకార్ ప్రోగ్రాం 2025) నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించే కార్యక్రమ వివరాలకు సంబంధించిన కరపత్రాలను కమిషనర్ వై.ఓ నందన్ కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం ఆవిష్కరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం, వెరిఫికేషన్ చేయడం, పేద కుటుంబాల వారికి పథకమును చేరవేయడం, గృహ రుణాలను అందించడం, బిఎస్సి లబ్ధిదారులు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని ఉపయోగించుకునే విధంగా ప్రచార కార్యక్రమాలను బుధవారం నుంచి నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, హౌసింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు నూతన జిల్లా సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాక

ఐ అండ్ పి ఆర్ డిడిగా బాధ్యతలు తీసుకోనున్న పి. వేణు గోపాల్ రెడ్డి

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త అన్నమయ్య జిల్లా పుట్టబర్తిలో అడిషనల్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ప్రమోషన్లలో నెల్లూరు జిల్లా సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్గా పి.వేణు గోపాల్ రెడ్డి, బదిలీ అయిన విషయం విధేయతమే. బుధవారం తమ బాధ్యతలు స్వీకరించడానికి నెల్లూరుకు రానున్నారు.

మంత్రి ఆనం ను కలిసిన వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ కృష్ణయ్య

చేజర్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త రాష్ట్ర దేవాదాయ ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని నెల్లూరు మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిసిన చేజర్ల మండల బిజెపి నాయకుడు బత్తల కిష్టయ్య . రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్గా నియమితులైన సందర్భంగా కృష్ణయ్య మంత్రికి పూల బొక్కేను అందజేసి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు., మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కృష్ణయ్యను ఆప్యాయంగా పలకరించి అభినందించారు. ఆయన వెంట జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీదర్‌రెడ్డి, చేజర్ల మండల బిజెపినాయకులు జగ్గారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కాలేషా,హజరత్ పాల్గొన్నారు.

వీబీఆర్‌ను కలిసిన నూరు బాష వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ అల్తాఫ్ భాష

నెల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం ఇటీవల నూర్ భాషా సంఘం అభివృద్ధి కార్పొరేషన్ డైరక్టర్గా నియమితులైన షేక్ అల్తాఫ్ భాష మంగళవారం వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ని హరినాథపురంలోని ఆయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. నూరు భాషాల సంఘం రాష్ట్ర డైరక్టర్గా నియమించడంలో సహకరించిన మంత్రి నారాయణకు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నూరు భాషాల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 23234 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 73.450 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 250, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.959 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

సరస్వతీ నిలయాలకు కేంద్రాలుగా ఆత్మకూరు నియోజకవర్గం

- పెద్ద ఎత్తున ప్రభుత్వ విద్యాలయాలను నెలకొల్పాం.
- గురుకుల పాఠశాలల్లో విద్యార్థులందరూ క్షేమం.
- విద్యార్థుల ఆరోగ్య భద్రతకు మెరుగైన చర్యలు తీసుకున్నాం
- రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి "ఆనం"

ఆత్మకూరు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త : ఆత్మకూరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున విద్యాలయాలను నెలకొల్పి సరస్వతీ నిలయాలకు కేంద్రంగా తీర్చిదిద్దామని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను మంత్రి సందర్శించారు. గురుకుల పాఠశాలలోని హాస్టల్ గదులు, భోజనశాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్లో వసతి, భోజనం, పరిశుభ్రత తదితర అంశాలను వారినడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య సమాచారాన్ని మంత్రికి వైద్యులు వివరించారు. ఈసందర్భంగా మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం గురుకుల పాఠశాలలో జ్వరాలు ప్రబలిన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమై విద్యార్థులకు వైద్య సేవలు అందించి పరిస్థితిని చక్కదిద్దామన్నారు. ప్రస్తుతం విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉన్నారని, తిరిగి పాఠశాలకు వస్తున్నారన్నారు.

❖ ఆత్మకూరు జిల్లా ఆసుపత్రిలో నిరంతరం వైద్యులు విద్యార్థుల ఆరోగ్యపరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వైద్య చికిత్స అందించారన్నారు.కొంతమంది విద్యార్థులకఉ భరోసా కల్పించేందుకు అన్ని రకాల మందులు ఇచ్చితమ తల్లిదండ్రుల వద్దకు పంపామన్నారు. గురుకుల పాఠశాలలో ఓ ఒక్క విద్యార్థికి కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నా మన్నారు. వైద్యుల సూచనల మేరకు తాజా కూరగాయలు, ఆకు కూరలతో వండిన ఆహార పదార్థాలను, పాలను కూడా ప్రతిరోజు అందిస్తున్నారన్నారు. ఎక్కడా రాజీ పడకుండా విద్యార్థుల ఆరోగ్యభద్ర´తకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. మినరల్‌వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. ఇక్కడ ఉన్న డంపింగ్ యార్డ్‌ను ఊరికి దూరంగా ఏర్పాటు చేసి యార్డ్‌కు తరలించేలా అధికారులను ఆదేశించామన్నారు. ప్రహరీగోడ నిర్మాణానికి చర్యలు తీసుకుం టున్నామని, సోలారోహీటర్లు కూడా ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నామన్నారు.

ఆత్మకూరు నియోజకవర్గం సరస్వతి నిలయం - మంత్రి ఆనం

బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ పెద్ద ఎత్తున ప్రభుత్వ విద్యాలయాలను నెలకొల్పి ఆత్మకూరు నియోజకవర్గాన్ని సరస్వతీ నిలయంగా మార్చినట్లు చెప్పారు. బిసి , ఎస్సీ, ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలు, కళాశాలలను తమ హయాంలో ఏర్పాటుచేసినట్లు మంత్రి గుర్తుచేశారు. 1నుంచి10వ తరగతి వరకు ఆత్మకూరు నియోజకవర్గంలో 31వేల మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకుంటున్నారని, 408 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నా యన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రెండు మోడల్ స్కూల్స్, గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయం, బాలికల రెసిడెన్షియల్ విద్యాలయాలు-2, బిసి రెసిడెన్షియల్ స్కూల్-1, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ -1, గవర్నమెంట్ ట్రైబల్ డిపార్ట్‌మెంట్ ప్రైమరీ స్కూల్-1, కెజిబివి-2, మండల పరిషత్, జిల్లాపరిషత్ పాఠశాలలు -391, నవోదయ విద్యాలయం , ప్రవేట్ (అన్‌ఎయిడెడ్'-44, స్టేట్ గవర్నమెంట్‌పాఠశాలలు - 3 ఉన్నాయని, మోడల్‌స్కూల్, సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలున్నాయన్నారు. సిఎం హామీ మేరకు స్కిల్ డెవలప్‌మెంట్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నా మన్నారు.ప్రభుత్వ విద్యారంగాన్ని విప్లవాత్మక సంస్కరణలతో ముందుకు తీసుకెళుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, భోజనం, విద్యాసామాగ్రిని అందంచడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపవరం వెంకటరమణమ్మ, జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావ్, ఆర్‌డిఓ పావని, ప్రభుత్వ వైద్యశాల సూపర్నెంట్ శేషారత్నం, తహసిల్దార్ పద్మజ, గురుకుల పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ పి.ఒ.కె.రూత్, వార్డెన్ స్వాతి, గురుకుల పాఠశాల అధ్యాపకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి నారాయణ చొరువతో 18మంది యువకులకు పునర్జీవం

నెల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చూపిన చొరవ 18 మంది యువకుల ప్రాణాలకు పునర్జీవం ప్రసాదించింది. మంత్రి తీసుకున్న ప్రత్యేక శ్రద్ధతో సురక్షితంగా ఆపదలో ఉన్న వారిని అధికారులు బయటకి తీసేందుకు తెల్లవారుజాము వరకు కృషి చేసిన ఫలితం రాబట్టారు. అసలేం జరిగిందంటే.. నెల్లూరులోని భగత్‌సింగ్ కాలనీకి చెందిన 18 మంది యువకులు సమీపంలోని పెన్నా నదిలోకి సోమవారం సాయంత్రం వెళ్లారు. వారు వెళ్లిన సందర్భం ఏదైనప్పటికి ఊహించని పరిణామానికి గురయ్యారు. సోమశిల జలాశయం నుంచి నీటిని విడుదల చేయడంతో పెన్నా నది ఉధృతి పెరిగింది. ఈ క్రమంలో రెండు వైపులా నీరు రావడంతో యువకులు పెన్నా నదిలో మధ్యలో చిక్కుకున్నారు. దిక్కుతోచని స్థితిలో సహాయం చేయమని బంధువులకు ఫోన్లు చేసి ఆర్తనాధాలు పెట్టారు. అయితే ఈ విషయాన్ని యువకుల తల్లిదండ్రులు స్థానిక డివిజన్లో టీడీపీ ఇన్‌చార్జీలకు తెలియజేశారు. వెంటనే వారు పెన్నా నదిలో 18 మంది యువకులు చిక్కుకున్నారన్న విషయాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణకు తెలియజేశారు. వెను వెంటనే అప్రమత్తమైన మంత్రి ఆ యువకులను రక్షించేలా సహాయ చర్యలు చేపట్టాలని టీడీపీ శ్రేణులను ఆదేశించారు. అలాగే అన్ని శాఖల అధికారులను మంత్రి నారాయణ అప్రమత్తం చేశారు. సోమవారం రాత్రి నుండి మంగళవారం తెల్లవారుజాము వరకు నిరంతరం టైం టు టైం అప్డేట్ కనుక్కుంటూ మంత్రి నారాయణ అధికారులకు పలు సూచనలు చేస్తూ వచ్చారు. ఈ క్రమంలో నెల్లూరు ఆర్డీఓ, పోలీసు సిబ్బంది, ఫైర్ సిబ్బంది స్పందించి రెస్క్యూ టీమ్ ద్వారా మంగళవారం తెల్లవారుజాము సమయానికి 18 మందిని సురక్షితంగా కాపాడగలిగారు. ఈ విషయాన్ని టీడీపీ శ్రేణులు, ఆయా శాఖల అధికారులు మంత్రి నారాయణకు తెలియజేశారు. అనుకోని పరిస్థితుల్లో పెన్నా నదిలో చిక్కుకున్న యువకులను చాకచక్యంగా కాపాడిన ఆయా శాఖల అధికారులను, ప్రమాదం అని తెలిస్తే వెంటనే స్పందించిన టీడీపీ శ్రేణులను మంత్రి నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే తమ బిడ్డలు సురక్షితంగా బయటకు వచ్చేందుకు నిరంతరం అధికారులను అప్రమత్తం చేస్తూ తమకు భరోసా ఇచ్చిన మంత్రి నారాయణకు యువకుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏదైతేనేం తన నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందిన నారాయణ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తూ ప్రశంసలు పొందుతున్నారు.

ఎమ్మెల్యే కలిసిన సర్వాయపాలెం పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు

కావలి, సెప్టెంబర్16, ప్రభాతవార్త : కావలి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట కృష్ణారెడ్డి ఆశీస్సులతో కావలి రూరల్ మండలం సర్వాయ పాలెం పిఎసిఎస్ చైర్మన్ సందు వెంకయ్య మరియు డైరెక్టర్లు దేగ తిరుమల, మంగలి తిరుమల లు నూతనంగా నియమితు లైన సందర్భంగా మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పూల బొకేను అందజేసి దృశ్యాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది

కలుగోల శాంభవి దేవి నవరాత్రి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కావలి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : కావలి గ్రామ దేవత శ్రీ కలుగోల శాంభవి దేవి దేవస్థానం నందు సెప్టెంబర్ 22 వతేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించే దేవి శరన్నవ రాత్రి మహోత్సవాలకు సంబందించిన పోస్టర్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి మంగళవారం టిడిపి కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మెల్యే దగుమాటి కోరారు. అనంతరం ఆలయ ఈవో రాధాకృష్ణ ఎమ్మెల్యే దగుమాటిని దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఆరవ రాధాకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు..

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

కోవూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త : తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో మంగళవారం చైర్మన్ అధ్యక్షతన టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొని కీలక నిర్ణయాలపై చర్చించారు. అనంతరం ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ తో కలిసి చైర్మన్ మీడియాకు వివరించారు. తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు చెప్పారు. 23వ తేదీ సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతా యన్నారు. సెప్టెంబర్ 24వ తేదీ సాయంత్రం 05.43 గం.ల 06.15 గం.ల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణము నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 24వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తారని, అదే రోజు రాత్రి 9 గంటలకు శ్రీవారి పెద్దశేష వాహనంలో ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. 25న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిఏసి 5 శ్రీ వెంకటాద్రి నిలయాన్ని ప్రారంభిస్తారని, అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 23వ తేదీ నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ఎన్.ఆర్.ఐ, చిన్నపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను రద్దు చేస్తున్నట్లు వివరించారు. 28న గరుడ సేవ సందర్భంగా 27వ తేదీ రాత్రి 9 గంటల నుండి 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తిరుమలకు ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే బోర్డు వివిధ తీర్మానాలను ఆమోదించినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మొదటి దశలో రాష్ట్రంలోని దళిత వాడల్లో 1000 ఆలయాలను నిర్మించేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. టిటిడిపై దుష్ప్రచారం చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఎం.ఎస్.రాజు, శ్రీమతి పనబాక లక్ష్మి, శ్రీ నర్సిరెడ్డి, సదాశివరావు, శ్రీమతి జానకి దేవి, జంగా కృష్ణమూర్తి, శాంతా రామ్, శ్రీమతి సుచిత్ర ఎల్లా, శ్రీమతి రంగశ్రీ ఇతర బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

కావలి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : కావలి పట్టణంలోని ముసునూరు రాఘవేంద్ర కాలనీలో జరుగుతున్న రైల్వే అండర్ పాస్ పనులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి మంగళవారం అధికారులు,నాయకులతో కలిసి పర్యవేక్షించారు.అండర్ పాస్ రెండు వైపులా తిరిగి పనులను పరిశీలించారు.త్వరగా పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ అండర్ పాస్ పూర్తి అయితే కావలి పట్టణ ప్రజలకు మార్గం సుగమం కానుందని ప్రజలకు ముసునూరు రైల్వే గేటు వద్ద పడిగాపులు తప్ప నున్నాయని పలువురు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కలువాయి ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించిన శైలజా

కలువాయి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త కలువాయి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా ఏ.శైలజ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మండల ప్రజా పరిషత్ కార్యాయలయంలో మీడియాతో మాట్లాడుతు సంగం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తు ఇటీవల జరిగిన ప్రమోషన్ల లో భాగంగా కలువాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా నియమితులయ్యారని, మండల ప్రజలు ఏదైనా సమస్యలు ఉన్నట్లు అయితే తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తానని తెలిపారు.

విధి నిర్వహణలో అంకితభావం తప్పనిసరి

కోవూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో అంకితభావం చూపితే ప్రజల మన్ననలు ఎప్పుడూ పొందుతారని గూడూరు ప్రభుత్వ ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ వెంకటా చలపతి గౌడ్ తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల వేరే ప్రాంతాలకు బదిలీ అయి వెళ్లిన డాక్టర్ కె. భారతి, స్టాఫ్ నర్స్ సుమతి, సీనియర్ అసిస్టెంట్ మహేష్, ఆదిలక్ష్మమ్మలను సామాజిక ఆరోగ్య కేంద్రం సమావేశ మందిరంలో శాలువా, పుష్ప గుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి బదిలీ అయి వెళ్లిన వీరు విధి నిర్వహణలో అంకితభావం చూపుతూ ప్రతి ఒక్కరి మన్ననలు పొందారన్నారు. అటువంటి వ్యక్తులు ఎక్కడైనా రాణిస్తారన్నారు. సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ లీలావతి మాట్లాడుతూ పై అధికారులు చెప్పిన సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రతి ఉద్యోగి ముందుకు వెళ్లాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్, హెడ్ నర్స్ ప్రసూనలత, తదితరులు ప్రసంగించారు. అనంతరం వారి నలుగురిని సత్కరించి సన్మానం చేశారు.

చాగణం లలితమ్మ ట్రస్ట్ ద్వారా ప్రజలకు విస్తృత సేవలు

రాపూరు,సెప్టంబరు16ప్రభాతవార్త : పెళ్లకూరు చాగణం లలితమ్మ,భాస్కర రావు మెమోరియల్ ట్రస్ట్ ధ్వారా ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్నట్లు ట్రస్ట్ ఎఒ కృష్ణ తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రాపూరులోని షాదిమంజిల్‌లో తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రాలయ వారి పర్యవేక్షణలో ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో కంటి వైద్యురాలు డాక్టర్ శ్రేయ పాల్గొని రోగులకు కంటి పరిక్షలను నిర్వహించారు. సుమారు 150 మందికి కంటి పరిక్షలను నిర్వహించి, కళ్ళద్దలు అవసరమైన వారికి కంటి అద్దాలను, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి వారికి తిరుపతిలో ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఎఒ కృష్ణ మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా తిరుపతి, నెల్లూరు జిల్లాలో అనేక కంటి వైద్య శిభరాలు నిర్వహించి వేల మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందన్నారు. దీంతో పాటు అనేక మండల కేంద్రాలలో నిరుద్యోగులకు వృత్తి నైపుణ్య శిక్షణ, మహిళలకు, టైలరింగ్, మగ్గం వర్క్, కంప్యూటర్ ట్రైనింగ్ వంటివి ఏర్పాటు చేసి ఎంతో మందికి వారి జీవనోపాధి పెంపుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ట్రస్ట్ సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అరవింద్ కంటి వైద్యశాల సిబ్బంది జీవన్, షాధీమంజిల్ సభ్యుడు అహమద్ తదితరులున్నారు.

22వ తేది నుండి దశరా శరన్నవరాత్రి ఉత్సవాలు

పెంచలకోన(రావూరు),సెప్టంబరు16ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్టమహిషి శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి ఈ నెల 22వ తారీఖు నుండి అక్టోబరు 2వ తేది వరకు దశరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. ఈ దశరా ఉత్సవాలలో బాగంగా అమ్మవారికి ప్రతి రోజు అమ్మవారికి నవకలశ స్నపన తిరుమంజనం(అబిషేకాలు), విశేష పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఉత్సవాలలో బాగంగా 22వ తేది అమ్మవారికి శ్రీ సౌభాగ్య లక్ష్మీ దేవి అలంకారం, 23వ తేది శ్రీ ఆదిలక్ష్మీ దేవి అలంకారం, 24వ తేది శ్రీ ధాన్యలక్ష్మీ దేవి అలంకారం, 25వ తేది శ్రీ ధైర్యలక్ష్మీ దేవి అలంకారం, 26వ తేది శ్రీ గజలక్ష్మీ దేవి అలంకారం, 27వ తేది శ్రీ సంతాన లక్ష్మీ దేవి అలంకారం, 28వ తేది శ్రీ విజయలక్ష దేవి అలంకారం, 29వ తేది శ్రీ విద్యాలక్ష్మీ దేవి అలంకారం, 30వ తేది శ్రీ రాజ్యలక్ష్మీ దేవి అలంకారం, అక్టోబరు 1వ తేది శ్రీ ధనలక్ష్మీ దేవి అలంకారం, 2వ తేది విజయదశమి నాడు స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం, అశ్వ వాహన సేవ, గోనుపల్లిలో పారువేట ఉత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. దీంతో పాటు ప్రతి రోజు అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ, ప్రత్యేక పూజలు, పద్మపీఠోత్సవం, ఆస్థాన సేవ, సాయంత్రం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వాములు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి దశరా ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకోని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

యువత క్రీడలలో రాణించి మంచి పేరు సాధించాలి

కండలేరుడ్యాం(రాపూరు),సెప్టంబరు16 ప్రభాతవార్త : యువత క్రీడలలో రాణించి మండ లానికి, నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురా వాలని తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి తిక్కమనేని ప్రసాద్ నాయుడు కోరారు. మంగళవారం ఆయన మండలంలోని కండలేరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు తన సొంత నిధులతో క్రీడా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడంలో తాను ఎప్పుడూ ముందు వుంటానన్నారు. యువత క్రీడలలో రాణిస్తే తాము సంతోషిస్తామని తెలిపారు. యువత క్రీడలలో రాణిస్తు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పోందాలని కోరారు. యువతను ప్రోత్సహించేందుకు తాను మరిన్ని కార్యక్రమాలు చెపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం అయన విద్యార్థులకు వాలిబాల్ కిట్లు, క్రికెట్ బ్యాట్ కిట్లు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణతో కలసి ఆందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి గుండవోలు శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, శివాజీ, రాజగోపాల్, తదితరులున్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కోవూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త : వాతావరణంలో సమతుల్యతను కాపాడేందుకు ప్రత ఒక్కరూ ప్రాథమిక దశ నుంచి మొక్కలు నాడడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి అన్నారు. స్థానిక పీఆర్ఎన్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఓజోన్ డే సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థినులంతా ఓజోన్ ఆకారంలో కూర్చొని ప్రతి ఒక్కరినీ ఆకర్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీతామాధురి, ఫిజికల్ డైరెక్టర్లు సునీత, స్వాతి, తదితరులు ఉన్నారు.

పోలినేనిపాలెంలో పారిశుధ్యకార్యక్రమం

వలేటివారిపాలెం సెప్టెంబరు 16, ప్రభాతవార్త : మండలంలోని పోలినేనిపాలెంలో మంగళవారం పారిశుధ్యకార్యక్రమం నిర్వహించారు.స్థానిక సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి ఆధ్వర్యంలో కార్యదర్శి ఉట్లపల్లి వెంకటేశ్వర్లు దోమలు నివారణకు పాగింగ్ చేయించారు. ప్రధానకూడళ్లలో ఇటీవల కురిసిన వర్షాలకు దోమలు ఉత్పత్తి అవుతున్నాయి.ఈ నేపద్యంలో అనారోగ్యం ప్రభలుతుందన్న ఆలోచనతో ముందుస్తుగా ఈ చర్యలు చేపడుతున్నట్లు కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర ్భంగా సర్పంచ్ అమరేశ్వరిసుబ్బారావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యర్థపదార్థాలను దూరంగా విసర్జించాలని, పరిసరప్రాంతాలలో నీరు నిలువలేకుండా చూడాలని, సైడు కాలువలలో మురుగునీటి ప్రవాహానికి అడ్డుకల్పించరాదని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

అర్హులందరకి కౌలు రైతు కార్డు: ఏవో శేషారెడ్డి

వలేటివారిపాలెం సెప్టెంబరు 16, ప్రభాతవార్త : అర్హులైన ప్రతి రైతుకు కౌలురైతు కార్డు అందించనున్నట్లు స్థానిక వ్యవసాయ అధికారి కెవి శేషారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మండల కార్యాలయంలో రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. కౌలు రైతు గుర్తింపు కార్డుకు అవసరమైన అర్హతలు, దీనివలన ప్రభుత్వం అందించేపథకాలు ,ప్రయోజనాలు, సౌకర్యాలను వివరిం చారు.అర్హతలను గుర్తించి కార్డులను మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ సిబ్బందికి సూచిం చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్‌తోపాటు పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.అ ంతకు ముందు శాఖవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. యూరియా వాడకంతోపాటు పలు యాజమాన్య పద్ధతుల ను ఆయన రైతులుకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలు యాప్ ద్వారానే చెల్లించాలి

కోవూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త : స్త్రీనిధికి సంబంధించిన రుణాలను గతంలో మాదిరిగా బ్యాంకులకు వెళ్లి వీవోఏల దగ్గర ఇవ్వకుండా స్త్రీనిధి యాప్ ద్వారా మాత్రమే ఈ రుణాల చెల్లింపులు జరగాలని స్త్రీనిధి ఏజీఎం కామాక్షయ్య తెలిపారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీనిధి ద్వారా రుణాలు పొందిన ప్రతి గ్రూపు ప్రతి నెల 15వ తేది లోగా స్త్రీనిధి యాప్ ద్వారా చెల్లించేలా వీవోఏలు తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం క్రమం తప్పకుండా రుణాలు చెల్లిస్తున్న గ్రూపుకు స్త్రీనిధి ద్వారా 8 లక్షల వరకు రుణాలు ఇచ్చే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పొదుపు గ్రూపులు మరింత అభివృద్ధిలోకి వచ్చేలా దృష్టి పెట్టాలన్నారు. దీనితో పాటు స్త్రీనిధి రుణాల రికవరీ శాతాన్ని మరింత పెంచేలా చూడాలన్నారు. స్త్రీనిధి యాప్ ద్వారా చెల్లించడం వలన పారదర్శకత వస్తుందన్నారు. అనంతరం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వీవోఏలకు స్త్రీనిధి యాప్‌కు సంబంధించిన డివైజ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, రాము, శోభ, మురళి, తదితరులు ఉన్నారు.

వైకేఆర్‌అండ్‌కేలో ఘనంగా ప్రపంచ ఓజోన్ డే

కోవూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త : కోవూరు మండలం నేతాజీనగర్‌లోని వైకేఆర్ అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రపంచ ఓజోన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెల్లూరు డీకేడబ్ల్యూ కళాశాల జువాలజీ అధ్యాపకుడు డాక్టర్ ఎస్‌వీ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఓజోన్ పొరను ప్రకృతి సిద్ధమైన గొడుగుగా అభివర్ణించారు. ఈ సంద ర్భంగా ఆయన విద్యార్థులకు ఓజోన్ పొర విశిష్టతను వివరించి దాని క్షీణిత వలన కలిగే దుష్పరిణామాలను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీపీ లక్ష్మీప్రసన్న, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ్‌ప్రసాద్‌లు పలు సూచనలు చేశారు. జిల్లా యువజన అధికారి ఏ. మహేంద్రరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణ పరిరక్షణ పూర్తిగా దెబ్బతింటుందన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లి పేరిట ఒక మొక్కను పెంచేలా చూడాలన్నారు. అనంతరం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శోభారాణి, ఎం. జాన్‌పాల్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

మత్తు రహిత తరం మా లక్ష్యం

- ఐచర్ కృషికి సింగపూర్ సనా బృందం ప్రశంస

నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : నెల్లూరులోని అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కౌన్సెలింగ్ అండ్ హ్యూమన్ రిలేషన్స్ మత్తు రహిత సమాజం కోసం చేపడుతున్న కృషిని సింగపూర్ యాంటీ నార్కోటిక్ అసోసియేషన్ బృందం అభినందిం చింది. డాక్టర్ అబ్దుల్ కలాం, డాక్టర్ డొమినిక్ ఫెర్నాండెజ్ కార్ల్ నేతృత్వంలో వచ్చిన ఈ బృందం, డాక్టర్ ఎం. టైటస్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రశంసించింది. సనా చేపడుతున్న ప్రధాన కార్యక్రమాల్లో పాఠశాలలు, కళాశాలల్లో మత్తు వ్యసనంపై అవగాహన కల్పించడం, మతపరమైన నాయకులకు శిక్షణ, వ్యసనగ్రస్తులకు కౌన్సెలింగ్, ట్రాన్స్‌జెండర్లతో పాటు సున్నిత వర్గాలపై సమాజంఆధారిత కార్యక్రమాలు ప్రధానమైనవి. అంతర్జాతీయ స్థాయిలో తన సేవలకు గుర్తింపుగా అఫ్రిఏషియా డ్రగ్ అడిక్షన్ అండ్ ప్రివెన్షన్ సమ్మిట్ 2025, కెన్యాలో గెస్ట్ స్పీకర్‌గా డాక్టర్ టైటస్ నిర్మల్ కుమార్ ఎంపిక కావడంపై సనా బృందం అభినందనలు తెలిపింది. ఇది ఆయన గ్లోబల్ స్థాయిలో చేస్తున్న కృషికి నిదర్శనమని పేర్కొంది. తమ ప్రసంగంలో సనా ప్రతినిధులు విద్యార్థులు, యువతపై తొలిదశలో జోక్యం అవసరాన్ని, కుటుంబ బంధాలను బలపరచడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంపొందించడం వంటి అంశాలను ప్రాధాన్యంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 300 మంది విద్యార్థులకు స్టేషనరీ, పోషకాహార కిట్లను పంపిణీ చేయడంతో పాటు ట్రాన్స్‌జెండర్ సమాజంతో ప్రత్యేక పరస్పర చర్యలు చేపట్టి, మత్తు పదార్థాల ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జర్నలిస్టు జయప్రకాశ్, క్రాంతి, బాబు, రూత్, శశి, రామ, జయ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భోజన విందుతో కార్యక్రమం ముగిసింది.

ప్రతి ఒక్కరూ రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలి

కందుకూరు,సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:ప్రతి ఒక్క వాహన చోదకుడు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టి.వి.యన్ లక్ష్మీ తెలిపా రు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు వాహనములపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ఈ డ్రైవ్ లో మోటారు వాహన ముల తనిఖీ అధికారి జంగాల అనిల్ వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి, వాహన ముల ధ్రువపత్రాలను పరిశీలించారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా నడుపుచున్న 7 ద్విచక్ర వాహన ములను , మరియు ఒక ఆటో ర లపై కేసు నమోదుచేసి కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ నందు సీజ్ చేశారు. ఈ సందర్భంగా టి.వి.యన్ లక్ష్మీ మాట్లాడుతూ వాహనచోదకులకు రహదారి భద్రత పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనమును నడుపునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వాహనములలో ఉంచుకోవలసిన ధృవీకరణ పత్రముల గురించి తెలియచేస్తూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాతనే వాహనములను నడుపవలెనని తెలియచేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి మరియు డ్రైవింగ్ లైసెన్సు కలిగివుండి అన్ని ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకున్న వాహనచోదకులను ప్రోత్సహిస్తూ ఆపిల్ యిచ్చి ఇదేవిధంగా కందుకూరు ప్రాంతం లోని ప్రతి ఒక్క వాహనదారులు బాధ్యతగా ఉంటూ ఎవరు కూడా ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా తమ గమ్యస్థానములకు చేరవలెనని తెలియచేశారు.

గుండెమడగల రిజర్వాయర్ పరిశీలన

వింజమూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : వింజమూరు మండలం గుండెమడగల గ్రామంలో ఏర్పాటు చేస్తున్న రిజర్వాయర్‌ను మంగళవారం సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరి కేశవుల నాయుడు వైస్ చైర్మన్ పులిగుంట్ల మదన్ మోహన్‌రెడ్డి ఇరిగేషన్‌శాఖ అధికారులు పరిశీలించారు. సోమశిల హైలెవల్ ఫేస్ టులో మంజూరైన రిజర్వాయర్ పనులు సుమారు 50 శాతం పూర్తి అయినట్లు గమనించారు. బిల్లులు మంజూరు సకాలంలో కాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో రిజర్వాయర్ ఆయకట్టు దారులకు సాగు నీరు లేక మాగాణి భూములు సైతం బీడు భూములుగా మారాయి. ఈ విషయాన్ని మాజీ ఎఫ్సీఐ డైరక్టర్ అంకెనపల్లి ఓబుల్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్, దేవాదాయశాఖ మంత్రి ఆత్మకూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వైస్ చైర్మన్‌ను ప్రాజెక్టు ఎస్ఈబీవీ రమణారెడ్డి ఈఈ రాజశేఖర్‌రెడ్డి, డీఈ విజయరామిరెడ్డి విచ్చేసి రిజర్వాయర్ పనులను పరిశీలించి సుమారు 50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయితే కట్ట భాగం పూర్తి అవుతుందని వారు తెలిపారు. పూర్తి నివేదికలతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంబించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ మల్లిఖార్జున, సోమశిల డైరక్టర్ వంటేరు జయచంద్రారెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, గాలి నరసప్ప నాయుడు, చీమల వెంకట రత్నాకర్‌రెడ్డి, బుక్కాపురం ఉప సర్పంచ్ కాటం రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, చాట్ల రమేష్‌రెడ్డి, వేమూరి దొరస్వామి నాయుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

డీలర్లకు నూతన ఈ-పాస్ మిషన్లు అందజేత

కోవూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న చౌకడిపో డీలర్లకు ప్రభుత్వం నూతన ంగా పంపిణీ చేసిన కొత్త ఈ-పాస్ మిషన్లను మంగళవారం డీలర్లకు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం అక్టోబర్ నెల నుంచి వీటి ద్వారా కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వీటిని జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి

కోవూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని పలు కాలనీల్లో జరుగుతున్న గృహ నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా సంబంధిత ప్రాంతాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాల యంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ నెలాఖరులోగా నూరుశాతం లక్ష్యాలు పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లబ్దిదారులతో మాట్లాడి ప్రతిరోజూ ప్రోగ్రస్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద 90 రోజుల పనిదినాలను కల్పించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణశాఖ ఇన్‌చార్జి డీఈ వెంకటేశ్వ ర్లురెడ్డి, ఇన్‌చార్జి ఏఈ దిలీప్‌కుమార్, తదితరులు ఉన్నారు.

ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంద

గుమ్మలదిబ్బ కోవూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త : ఓజోన్ డే సంద ర్భంగా కోవూరు మండలం గుమ్మల దిబ్బలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మంగళవారం విద్యార్థులంతా గొడుగులు ధరించి ఓ3 ఆకారంలో నిలబడి ఓజోన్ ప్రాధాన్యతను చాటారు. అనంతరం గ్రామ పురవీధుల్లో విద్యార్థులు, ఉపాధ్యా యులు గొడుగులు, ప్లకార్డులతో ప్రదర్శనలు నిర్వమించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇందిరా దేవి మాట్లాడుతూ సూర్యుని నుంచి వెలువడే ప్రమాదకరమైన అతినీల లోహిత కిరణాల భారి నుంచి మానవాళిని కాపాడే ఓజోన్ పొరను కాపాడుకోవాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు. దీని కోసం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి చెట్లను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యాకమిటీ సభ్యులు ఉన్నారు.

సింగారెడ్డిపల్లిలో పొలం పిలుస్తోంది

సీతారామపురం సెప్టెంబర్ 16 ప్రభాతవార్త : సీతారామపురం మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి చెన్నారెడ్డి నిర్వహించారు.అనంతరంవారు మాట్లా డుతు సాగులో ఉన్న వరి పంటను సందర్శించి వరిలో కాండం కుళ్లు తెగులు వున్నట్లు గుర్తించి నివారణకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.అనంతరం గట్ల మీద గడ్డిని తీసివేయాలని కలుపు మొక్కల వలన తెగులు వ్యాప్తి జరుగుతుందని తెలిపారు. అనంతరం సాగులో ఉన్న వరిపైరులో ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించి పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. సింగారెడ్డిపల్లిలో మొక్క జొన్న,సజ్జ, వరి, సాగులో ఉందని తెలిపారు. సాగు చేసిన ప్రతి పంటకు ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో వీఏఏ భరత్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

సొసైటీ అధ్యక్షుడుగా గుత్తా మహేశ్వరరావు



వలేటివారిపాలెం సెప్టెంబరు 16, ప్రభాతవార్త : వలేటివారిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకారపరపతి సంఘంకు పాలకవర్గంను నియమించారు. అధ్యక్షుడుగా వలేటివారిపాలెంకు చెందిన గుత్తా మహేశ్వరరావును ,డైరక్టర్లుగా నేతి నరసింహం,చింతలపూడి నరసింహంలను నియమించారు.బుధవారం వీరిచే డిపార్టమెంట్‌ల్ సీఈవో నవీన్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించ నున్నారు. వలేటివారిపాలెం పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగే ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన రైతులుకు సూచించారు.మృధుస్వబావిగా గుర్తింపు పొందిన మహేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రకాశం జిల్లా ప్రజాపరిషత్ మాజీ చైర్మన్ స్వర్గీయ గుత్తా వెంకటసుబ్బయ్యకు సోదరుడు.1994నుంచి 2000సంవత్సరం వరకు ఈ సొసైటీకి అధ్యక్షుడుగా పనిచేసిన అనుభవం ఉంది.తిరిగి ఈయననే అధ్యక్షుడుగా స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సిఫారసు మేరకు ఎంపిక చేశారు.ఇందుకు ఎమ్మెల్యేకు మహేశ్వరరావుతోపాటు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కాగా పలువురు తేదేపా నేతలు పాలకవర్గంకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మహేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తన శక్తి మేరకు రైతుల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.ఎమ్మెల్యేకి కృతజ్ఞతలన్నారు.

అనధికార లేఔట్‌లకు నోటీసులు జారీ

మాజీ సొసైటీ అధ్యక్షుడు బలరామిరెడ్డి ఆకస్మిక మృతి

ఆత్మకూరు, సెప్టెంబరు16, ప్రభాతవార్త : ఆత్మకూరు మండలంలోని వెన్నవాడకు చెందిన పిఎసిఎస్ సొసైటీ మాజీ అధ్యక్షుడు పర్వతరెడ్డి బలరామిరెడ్డి (70) మంగళవారం మృతిచెందాడు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులు, రైతులు కోరుతున్నారు.

నెల్లూరు రూరల్ రెగ్యులర్ ఎంపీడీవోగా ఎంవీ రమణమ్మ

– కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఇన్‌చార్జ్‌ల పాలనకు తెర

నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ ఎంపీడీవోగా ఎంవీ రమణమ్మ త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు. గత కొన్నేళ్లు ఇక్కడ రెగ్యులర్ ఎంపీడీవో లేరు. గత మూడేళ్లకు పైగాఇన్‌చార్జ్ ఎంపీడీవోలురూరల్‌మండల కార్యాలయంలో కొనసాగుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎంపీడీవో కార్యాలయాలకు రెగ్యు లర్ అధికారులను నియమించ కపోవడంతో ఇన్‌చా ర్జ్‌లే దిక్కయ్యారు.కూటమి ప్రభుత్వం అధికా రం చేపట్టాక కూడా రెగ్యులర్ పోస్టింగ్‌పై ఇప్పటి వరకు దృష్టి పెట్టకపోవడంతో ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా శైలేంద్ర కుమార్ కొనసాగారు. గత రెండున్నారేళ్ల క్రితం రూరల్ మండల కార్యాలయంలో ఏవోగా బాధ్యతలు చేపట్టిన వి.శైలేంద్ర కుమార్, రెగ్యులర్ ఎంపీడీవోను కేటాయించకపోవడంతో ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ ఎంపీడీవోగానే కొనసాగారు. ప్రస్తుతం జడ్పీ సీఈఓ మోహన్ రావు తీసుకున్న నిర్ణయంతో మూడేళ్ల ఇన్‌చార్జ్ ఎంపీడీవో పాలనకు తెరపడింది. ప్రస్తుతం తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన పలువురు డిప్యూటీ ఎంపీడీవోలు, ఏవోలకు పదోన్నతులు కల్పించడంతో నెల్లూరురూరల్ ఎంపీడీవో కార్యాలయానికి ఎట్టకేలకు రెగ్యులర్ ఎంపీడీవో రానున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవోగా ఎంవీ రమణమ్మ పూర్తి స్థాయి బాధ్యతలు చేపట్టనున్నారు. బుధ, గురు వారాల్లో ఆమె బాధ్య తలు చేపట్టనున్నట్టు సమాచారం. ప్రస్తుతం ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా ఉన్న వి.శైలేంద్ర కుమార్ అదే కార్యాల యంలోఏవోగానే కొనసాగనున్నట్లు సమాచారం. ఏదీ ఏమైనా గత మూడేళ్లుగా కొనసాగిన ఇన్‌చార్జ్‌ల పాలనకు తెరపడి, రెగ్యులర్ ఎంపీడీవో బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సభ్యులుకానివారు సభకు అడ్డుతగలడం సరికాదు: ఎంపిపి గోచిపాతల

జలదంకి, సెప్టంబర్16, ప్రభాతవార్తః ప్రజాస మస్యలపై చర్చ సాగుతున్న సందర్భంలో సభలో సభ్యులుకానివారు అడ్డుతగలడం సరికాదు ఏదైనవుంటే విడిగకలసి మాట్లాడవచ్చు సమయాన్ని వృదా చేయకండి,చర్చను ప్రక్కదోవ పట్టించే ప్రయత్నం చేయకండి ఇది సరైనచర్యకాదంటు ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య కటువుగ మాట్లాడి అందరి ప్రశంశలందుకున్నాడు.ఇది మండల సర్వ సభ్యసమావేశంలో హాట్‌టాపిక్‌గ మారింది.మంగళవారం మండల సమావేశం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశపు హాలులో ఎంపిపి వెంకటరమణయ్య అద్యక్షతన జరిగింది.ఈసందర్భంగ వాడివేడిగ చర్చకొనసాగుతున్న నేపద్యంలో తిమ్మసముద్రం సర్పంచ్ రావి ప్రసాద్ తమ గ్రామంలో యుపిపాఠశాల,స్వీపర్‌ను ఎలాంటి కారణంలేకుండ తొలగించే ప్రయత్నం జరుగుతుందనిసభదృష్టికి తీసుకొచ్చాడు.దీంతో గట్టుపల్లి పంచాయతికి చెందిన టిడిపినేత కొల్లా రాధాకృష్ణలేచి మాగ్రామంలో ఏతీర్మానంలేకుండ తొలగించాం అంటు అంతరాయం కలిగించే ప్రయత్నంచేశాడు.దీంతో రావి ప్రసాద్ అభ్యంతరం తెలిపాడు.నేను మాపంచాయతి సంగతి సర్పంచ్‌హోదాలో మాట్లాడుతన్న మరిమీరు అనిసూటిగ ప్రశ్నించాడు.సభ తప్పుదోవ పడుతుందని గ్రాహించిన ఎంపిపి ఔటర్స్‌కి నోచాన్స్ ప్లీజ్ సైలెంటని వారించాడు.అనంతరం అలాగే పిపిసి కేంద్రాల ఏర్పాటుపై సుధీర్ఘ చర్చసాగింది.దాన్యంధరలు పడిపోవడంపై సభ్యులు అందోళన వ్యక్తంచేశారు.దీనిపై సొసైటి చైర్మన్ కరియావుల అప్పలనాయుడు స్పందిస్తు సభ్యుల తీర్మానంచేస్తే జెసి దృష్టికి తీసుకుపోతామని హామీఇచ్చాడు.సోమశిల ప్రాజెక్ట్ వైస్‌చైర్మన్ పులిగుంట మధుమోహన్‌రెడ్డి మాట్లాడుతు ప్రస్తుతం మండలలంలో చురువులకు సోమశిల జలాల నింపడం తదితర అంశాలను కూలంకుషంగ వివరించాడు.ఇలా సమావేశం గతంలోకంటే కొంత మెరుగ్గానే సాగిందని చెప్పాలి,సమస్యలపై సభ్యులు కొంతమంది గళమెత్తి ప్రశ్నించడం మంచిపరిణామమన్న అభిప్రాయం వ్యక్తమైంది.కాగా సమావేశపుహాలు చిన్నదికావడంవల్ల ముందుగ వచ్చినసభ్యులు మాత్రమే కుర్చీలలో ఆసీనులయ్యారు.ఆలస్యంగ వచ్చినవారు సభముగిసేవరకు నిలువుకాళ్ళపై నిలబడివుండడం విమర్శలకు తావిచ్చింది.ఇది ఎపుడూ జరుగుతున్న తంతుగానే అందరు పెదవిరవడం గమనార్హం.ఈసమావేశంలో వైస్ ఎంపిపి మేకల ధనమ్మ,ఇన్‌చార్జ్ ఎంపిడిఒ శ్రీధర్,డిప్యూటి తహసిల్‌దార్ జులియాబాయి,అన్ని శాఖల అదికారులు,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులకోసం ప్రజలు ఎదురుచూపులు

వరికుంటపాడు, సెప్టంబర్16, ప్రభాతవార్తః ప్రజాసమస్యల పరిష్కారంకోసం ఏర్పాటైన సచివాలయవ్యవస్థ వరికుంటపాడు మండలంలో గాడితప్పి ఉద్యోగుల ఇస్టానుసారంగ వ్యవస్థనడుస్తుంది.అందుకు ఉదాహరణగ మండలంలోని కాన్‌చెరువు సచివాలయంలో ఉద్యోగులు సరైనవేళలు పాటించక పోవడంతో ఆసచివాలయ పరిధిలోని నాలుగు గ్రామాల ప్రజలు ప్రతినిత్యం ఉద్యోగులురాకకోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.మంగళవారం సచివాలయంలో 11గంటలు దాటిన ఏవుద్యోగి విధులకు హాజరుకాకపోవడం పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు ఎదురుచూసి,ఎదురుచూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తంచేశారు.తమ సమస్యల పరిష్కారమేమోగాని కూలిపనులు పోగొట్టుకొని సచివాలయానికి వస్తే ఉద్యోగులతీరు సక్రమంగ లేదని స్థానికులు ఆవేదన వ్యక్తంచేశారు. సచివాలయంలో 12మంది ఉద్యోగులుండగ ఎఎన్‌ఎం మాత్రమే సుమారు 11గంటల సమయంలో సచివాలయానికి రాగ మిగిలిన సిబ్బందిజాడ తెలియకపోవడం కొసమెరుపు.తెరుచుకోని విలేజ్‌హెల్త్ క్లినిక్...కాంచెరువు సచివాలయ పరిదిలోవున్న విలేజ్ హెల్త్‌క్లినిక్ 11గంటలు దాటిన తెలుచుకోకపోవడంతో అనారోగ్య సమస్యలతో అక్కడికి వచ్చిన ప్రజలు ఎంఎల్‌హెచ్‌పి రాకకోసం ఎదురుచూసి వెనుతిరిగారు.ఉదయం 9గంటలకే విలేజ్ క్లినిక్ ఓపెన్ కావలసి వుండగ 11గంటలు దాటిన ఆశాఖకు సంబందించిన సిబ్బంది కార్యాలయంవైపు తొంగిచూ డకపోవడం వారి పనితీరును ఎండగడుతుంది.మండలంలో మరికొన్ని సచివాలయాల్లో సైతం ఇలాంటి పరిస్థితే నెలకొనివుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.కావునఉన్నతాదికారులు స్పందించి సచివాలయ వ్యవస్థను గాడిలోపెట్టాలని ఆయాగ్రామల ప్రజలు కోరుతున్నారు.

విజయవంతంగా జిమ్నాస్టిక్స్ ఎస్ జి ఎఫ్ సెలక్షన్స్

కావలి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్తఃకావలి పట్టణంలోని పాత ఊరు మున్సిపల్ పాఠశాల ప్రాంగణం నందు మంగళవారం నెల్లూరు జిల్లా స్థాయి జిమ్నాస్టిక్స్ ఎస్ జి ఎఫ్ సెలక్షన్స్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ ఎలక్షన్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మరియు పిడి వెంకటసుబ్బయ్య ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ ఎంపికలలో యు-14, యు-17 బాల, బాలికల విభాగాలకు ఎంపికలు నిర్వహించడం జరిగింది.ప్రత్యేకంగా విశ్వోదయ పాఠశాల నుండి 40 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ ఎంపికలలో విజయం సాధించిన విద్యార్థులు రాబోయే తదుపరి స్థాయి పోటీలలో జిల్లా తరఫున పాల్గొంటారని పిడి వెంకటసుబ్బయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ డివిజన్ కోఆర్డినేటర్ పి.చిరంజీవి సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు మూర్తి,ఖాదర్ హుస్సేన్, ఓడి చంద్రిక,హర్షవర్ధన్, రేణుక,విజయభారతి, జనార్దన్ రెడ్డి, అనిత తదితరులు పాల్గొన్నారు

బిసిహాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపిడిఒ

అనంతసాగరం, సెప్టెంబరు16, ప్రభాతవార్త : అనంతసాగరం మండలంలోని చిలకలమర్రి ప్రభుత్వ బాలుర బిసి హాస్టల్‌ను మండల అభివృద్ధి అధికారి పి.ఐజాక్‌ప్రవీణ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్టల్లో నీటి వసతిని, మరుగుదొడ్లను పరిశీలించి సక్రమ నిర్వహణకు తగుసూచనలు చేశారు. ఈకార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు. డ్డి, చాట్ల రమేష్‌రెడ్డి, వేమూరి దొరస్వామి నాయుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఉన్నత పాఠశాల విద్యార్థులు

వింజమూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు వింజమూరు బాలురు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు జిల్లా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్- 14 అండర్ 17 అండర్ 19 విభాగాలలో నెట్ బాల్, ఫెన్సింగ్ క్రీడలలో జిల్లా జట్లు ఎంపికలు జరిగాయి. ఆ ఎంపికలలో వింజమూరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు నెట్ బాల్ క్రీడ నందు షేక్ మౌలా పర్వేజ్, ఎన్.అక్షిత్సి, హెచ్ శ్రీనివాసులు, ఎం.లోకేష్, షేక్ తహిర్, కే.బద్రి నారాయణ, డి.జస్వంత్ కుమార్, షేక్ తాజుద్దిన్, టి.సతీష్ కుమార్, డి.ఉషా రాణి, వి.ఐశ్వర్య, ఏ.చరిత, బి.కృతిక, మొదలగు వారు ఎంపికయ్యారు. అదేవిధంగా ఫెన్సింగ్ క్రీడ నందు షేక్ ఆసిఫా, ఏ.చరిత, ఏ.తరుణశ్రీ, డి.ఉషారాణి, వి.ఐశ్వర్య అనువారు ఎంపికైటన్లు పీడీలు ఎన్.ప్రభాకర్‌రెడ్డి, ఆర్.అంజయ్య, ఎం.సుమలత, ఎన్.మాచర్ల తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాటశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మాలకొండయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది తదితరులు అభినందించారు.

నేటి నుంచి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా పక్షోత్సవాలు

నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : నెల్లూరు నగరంలో భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని మోడీ జన్మదినోత్సవం, విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా బుధవారం నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు సేవా పక్షోత్సవాల పేరుతో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. నేడు నెల్లూరులోని పప్పుల వీధిలో ఉన్న ఆంజనేయస్వామి గుడి వద్ద తొలుత విశ్వకర్మ జయంతి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఆ తదుపరి అక్కడి నుంచి ఆటో కార్మికులు, కార్యకర్తలు ర్యాలీగా టౌన్ హాల్‌కు చేరుకుంటారు. టౌన్ హాల్లో మధ్యాహ్నం 12గంటలకు బహిరంగ సభ జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలకు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎస్.వంశీధర్‌రెడ్డి, సీనియర్ పార్టీ నాయకులు కే.ఆంజనేయరెడ్డి పాల్గొంటారు. ఈ కార్యక్రమాలను కార్యకర్తలు, నాయకులు జయప్రదం చేయాలని కోరారు.

సోమిరెడ్డి సహకారంతో కృష్ణపట్నం నీటి సమస్య పరిష్కారానికి శ్రీకారం

– టిడిపి సీనియర్ నాయకులు రాగల శివకృష్ణ

ముత్తుకూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో కృష్ణపట్నం నీటి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టారని టిడిపి సీనియర్ నాయకులు రాగల శివకృష్ణ అన్నారు. మంగళవారం ముత్తుకూరు మండల కేంద్రంలో నీటి బోరును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణపట్నం పంచాయతీకి కొన్ని రోజుల నుంచి నీటి సమస్య తలెత్తుతుండడంతో ఈ విషయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు దృష్టికి వెళ్ళగానే వెంటనే ఆయన స్పందించి నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించడంతో స్థానిక టిడిపి సీనియర్ నాయకులు రగాల శివకృష్ణ అధికారులతో దగ్గరుండి నీటి బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామస్తుల తరఫున ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వంలో నీటి సమస్య ఎక్కువగా ఉన్నదని జనాభా పెరిగే కొద్దీ నీరు అందించలేక ఇబ్బంది కలగడంతో ఆయన సహకారంతో నీటి బోర్డులు ఏర్పాటు చేసి గ్రామస్తులకు నీటి సమస్య లేకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రావుల వెంకటేశ్వర్లు, పూరిని మహేష్. పుట్టయ్య. బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తి

– ఏపీ టీఎఫ్ ఆధ్వర్యం కలెక్టరేట్ వద్ద, డిమాండ్లతో నిరసన

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద. ఏపీ టీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యోగుల, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వము తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని ఆర్థిక బకాయిలు విడుదల చేయడంలో గాని, ఉద్యోగులకు సమయానుకూలంగా జరగాల్సిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించడంలో గాని ఏమాత్రం ఉద్యోగ పక్షం వహించడం లేదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు గాని, వేతన సవరణలు గాని, కరువు భత్యం మంజూరు గాని జరగడం లేదని ఈ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచి మూడు నెలలు గడిచాయి. ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ,ఈ సందర్భంగా కొన్ని డిమాండ్స్ చేశారు. పెండిగ్‌లో ఉన్న 4 డిఏలను వెంటనే విడుదల చేయాలని, సిపియస్ రద్దు చేయాలని మెమో నెం. 57ను తక్షణం అమలు చేయాలని 12వ పిఆర్సి కమీషన్‌ను నియమించి. ఐ.ఆర్ ప్రకటించాలని, అన్ని రకాల బకాయిలను చెల్లించాలని ఈ.హెచ్.యస్. పరిమితిని 25 లక్షలకు పెంచాలని. యాప్లను, అసెస్మెంట్ బుక్లెట్ విధానాలను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, కోరుతూ, ఈ ధర్నా నిర్వహించారు. అనంతరం నెల్లూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని, ఏఓ విజయ్ కుమార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో దశరథ రాములు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ హజరత్, జిల్లా ప్రధాన కార్యదర్శిల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

మహిళల సహకారంతో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుకుందాం

కావలి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త: మహిళల సహకారంతో కావలి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుకుందామని కావలి మున్సిపల్ కమిషనర్ జి .శ్రావణ్ కుమార్ తెలియజేశారు పట్టణంలోని 39 వ వార్డు నందు మంగళవారం చెత్త పై సమరం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ పాల్గొని మహిళలకు మూడు కలర్ల చెత్త బుట్టలను పంపిణీ చేసి వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడారు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణా రెడ్డి సహకారంతో కావలి పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా దిద్దేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ వార్డులో నివసించే ప్రజలు అందరూ కూడా వారింటికి ఏ సమయంలో చెత్త బండి వస్తుంది అనే దానికి ఒక మైక్రో ప్లాన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు 39 వ వార్డులో ఎనిమిది వీధులు ఉన్నాయని ఈ వీధులను రెండు మైక్రో ప్యాకెట్లుగా విభజించుకోవడం జరిగిందని ఒక మైక్రో ప్యాకెట్ కు ఇద్దరు వర్కర్లు ఒక పుష్ కార్ట్ ను ఏర్పాటు చేసి చెత్త సేకరించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి వార్డులో మైక్రో ప్లాంట్ ను ఏర్పాటుచేయడం జరుగుతుందని చెత్త సేకరణ ఫర్ఫెక్ట్ గా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తప్పనిసరిగా చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరువేరుగా ఇవ్వాలన్నారు తుమ్మలపెంట రోడ్డులో మరియు కావలి స్మశాన వాటిక ప్రక్కన ఉన్న డంపింగ్ యార్డ్ లలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బయోమైనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అక్టోబర్ 2వ తేదీ లోపల ఎక్కడా కూడా డంపింగ్ యార్డులలో చెత్త ఉండకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని తెలియజేశారు. దానిలో భాగంగా తుమ్మలపెంట డంపింగ్ యార్డ్ లో చెత్త క్లియర్ చేయడం జరిగిందన్నారు. ఒక్కసారి చెత్త క్లియర్ అయిన తర్వాత అక్కడకు చెత్తను పంపించే పరిస్థితి ఉండదన్నారు.ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్తను వేరు చేసుకుని ఒక ప్రాసెస్ చేసుకోవాలన్నారు. స్మశాన వాటిక ప్రక్కన ఉన్న డంపింగ్ యార్డ్ లో తడి పొడి చెత్తలను వేరు చేయడానికి మిషనరీస్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు దీని ద్వారా చెత్తను కంపోస్ట్ గా తయారుచేసి రాబోవు రోజుల్లో నర్సరీలకు మరియు మొక్కలు పెంచే వారందరికీ అందజేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బషీర్,శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు

సర్వేయర్ల తో సమీక్ష నిర్వహించిన కావలి ఆర్డిఓ

కావలి, సెప్టెంబర్16, ప్రభాతవార్త: కావలి డివిజన్ లోని అన్ని మండలాల సర్వేయర్లు మరియు సంబంధిత గ్రామ సర్వేయర్ల తో కావలి ఆర్డిఓ కార్యాలయ సమావేశం మందిరం నందు ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించడం జరిగింది విలేజ్ బౌండరీ సర్టిఫి కెట్స్, ప్రభుత్వ భూముల సరిహద్దు నిర్ణ యాలు, ఎఫ్ పి ఓ ఎల్ ఆర్, జాయింట్ ఎల్ పి ఎం ఎస్, మీసేవ సర్వీసులు, ఎఫ్ లైన్స్, సబ్ డివిజన్స్, ఓ ఎస్ డి సంబంధించిన అంశాలను ఈ సమీక్ష సమావేశంలో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఊరజ్, డియల్ లు వాసు,మూర్తి అన్ని మండలాలకు సంబంధించిన మండల, గ్రామ సర్వేలు పాల్గొన్నారు.

గురువారం నుంచి 69వ స్కూల్ గేమ్ సెలక్షన్స్

నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : నెల్లూరు అర్బన్ మండల స్థాయి 69వ స్కూల్ గేమ్ ఎంపికలు 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగుతాయని నెల్లూరు అర్బన్, రూరల్ మండల విద్యాశాఖాధికారి బి.తిరుపాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18వ తేదీ స్టోన్ హౌస్ పేటలో ఉన్న ఆర్ఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్లో కబడ్డీ, వాలీబాల్, చెస్ తదితర క్రీడలు ఉదయం 9గంటలకు ప్రారంభమవుతాయన్నారు. 19వ తేదీ ఏసీ నగర్‌లో ఉన్న మున్సిపల్ హైస్కూల్లో, ఖోఖో, యోగ పోటీలు ఉంటాయని తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. అలాగే 20వ తేదీ ఉదయం 9గంటలకు ఏసీ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభమవుతాయన్నారు. అండర్ 14, అండర్ 17 విభాగాల ద్వారా ఎంపికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అండర్ 14 విభాగంలో పాల్గొనే విద్యార్థినీ, విద్యార్థులు 01-01-2012 తర్వాత జన్మించి అలాగే అండర్ 17 విభాగంలో విద్యార్థినీ, విద్యార్థులు 2009 తరువాత జన్మించి ఉన్నవారు అర్హులని తెలిపారు. ఔత్సాహికులైన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. వివరాలకు ఎన్.హరి, మండల ఎస్‌జీఎఫ్ కోఆర్డినేటర్ మొబైల్ నెంబర్ 8121230949 ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా సత్య కుమార్ జన్మదిన వేడుకలు

ఉదయగిరి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరి బీజేపీ పార్టీ కార్యాలయం నందు మంగళవారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఉదయగిరి నియోజకవర్గ నాయకులు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాల నందు ప్రత్యేక మహిళలకు ప్రత్యేక ప్రస్తుత వార్డుకు నిధులుఐదు కోట్ల 70 లక్షలు మంజూరు చేసిన దానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల నందు ఘనంగా సత్య కుమార్ యాదవ్ వేడుక సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల నందు మంగళవారం పండ్లు, బ్రెడ్లు గర్భవతులకు బాలింతలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు ఆవుల రోశయ్య యాదవ్, మైనార్టీ నాయకులు షాజహాన్, గౌరవ అధ్యక్షులు చల్ల శుభరత్నం, వాల్మీకి మండల ఉపాధ్యక్షులు భూపాలం కార్తీక్, ఓబీసీ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటాద్రి, దుర్గయ్య, వైద్య సిబ్బంది డాక్టర్ ఠాగూర్, ప్రశాంత్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మకి పొంగళ్ళు నిర్వహించిన సర్పంచ్ గండూరి మంజుల దంపతులు

బిట్రగుంట సెప్టెంబర్ 16 ప్రభాతవార్త: బోగోలు మండలం కోవూరు పల్లి గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయంలో విశ్వనాధరావు పేట పంచాయతీ సర్పంచ్ గండూరి మంజుల శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు మంగళవారం అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు వృద్ధి చెందాలని పోలేరమ్మ తల్లి చల్లని దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కావలి వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ మన్నేమాల సుకుమార్ రెడ్డి వారి సతీమణి, గండూరి శ్రీనివాసులు దంపతులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు .

నారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలోఉచితవైద్యశిభిరం

వరికుంటపాడు, సెప్టంబర్16, ప్రభాతవార్తఃనెల్లూరు నారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని జడదేవి,వరికుంటపాడు గ్రామాల్లో మంగళవారం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు.జడదేవి గ్రామంలో సర్పంచ్ కామేపల్లి పద్మజ,మాజి సొసైటి అద్యక్షుడు కామేపల్లి వెంకటరత్నం, వరికుంటపాడులో సర్పంచ్ కొండిపోగు దిలీప్‌కుమార్ ఆద్వర్యంలో వైద్యశిభిరం నిర్వహించగ ఆయా గ్రామల రోగులు తరలివచ్చి వైద్యులను సంప్రదించారు.ఎక్కువశాతం కంటిశుక్లాల ఆపరేషన్లు అవసరం కాగ నారాయణ హాస్పిటల్ సిబ్బంది తామే స్వయంగ ఉచిత వాహనంద్వార తీసుకెళ్ళి నారాయణ ఆరోగ్యమస్తు ద్వార ఉచితంగ వైద్యసేవలు అందిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో నారాయణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న

49 స్టేట్ సీనియర్ టెన్నీ కాయిట్ గేమ్‌కి శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు

బుచ్చి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త 49 స్టేట్ సీనియర్ టెన్నీ కాయిట్ గేమ్‌కి బుచ్చిరెడ్డిపాళెం శ్రీవివేకానంద ఇంగీష్టు మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపికైయ్యారు. 13,14 తేదిలలో కోన సీమ జిల్లా మం డపేట మండలం గవర్నమెంట్ హైస్కూల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 8 వతరగతి చదువుతున్నఐ.యశశ్వనీ, షర్మిలాఅనే విద్యార్థులు తమ ప్రతిభను చూపించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏ.రామసుబ్బారెడ్డి మాట్లాడుతు తమ పాఠశాలలో ఉన్నతమైన విద్యతో పాటు స్పోర్ట్స్‌లో కూడా టాలెంట్ ఉన్న పిల్లల్ని గుర్తించి వారికి మంచి శిక్షణ ఇప్పించి రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యేవిధంగా ప్రోత్సహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినులిద్దరిని ఆయన అభినందించారు.

కక్ష సాధింపులకు దూరంగా కూటమి ప్రభుత్వం : సోమిరెడ్డి

నెల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త -వైద్యం రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతున్నామని, తెలుగుదేశం పార్టీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మనుబోలు మండలం అక్కంపేట పంచాయతీ నుంచి షేక్ అమీర్ భాషా ఆధ్వర్యంలో 36 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో మంగళవారం చేరారు. నెల్లూరు వేదాయపాలెం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అందరికి ఆత్మీయ ఆహ్వానం పలికిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. పాత, కొత్త నాయకులందరూ సమస్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సోమిరెడ్డి పిలుపునిచ్చారు. టీడీపీలో చేరిన వారిలో చాపల చెంచయ్య, ఓబయ్య, శ్రీనివాసులు, షేక్ బాబ్జి, నాటకం శ్రీహరి, పులల్గూరు చిన్న పెంచలయ్య, కంట్రాతి వెంకటరమణయ్య, వెంకటరమణయ్య(బుడ్డయ్య), వెంకట రమణ(ఎస్ఐ), పెంచలయ్య, చప్పరం సురేష్, పోతుగుంట మస్తాన్, కందలి నాగరాజు, వెలుబోయిన క్రిష్ణయ్య, కంట్రాతి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు. మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ.. అక్కంపేట పంచాయతీ నుంచి 36 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషదాయకం.. అందరికి ఆత్మీయ ఆహ్వానం పలుకుతున్నాం. ప్రత్యర్థి పార్టీల కార్యకర్తలు, నాయకులపై కక్షసాధింపులకు పాల్పడటం, రాజకీయ వేదింపులకు గురి చేయడం మాకు అలవాటు లేదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నరకం అనుభవించారు. అక్రమ కేసులతో జైళ్లు పాలయ్యారు. నెలల తరబడి కుటుంబాలకు దూరమయ్యారు. ఆస్తులు పోగొట్టుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా కొందరు తహసీల్దార్లను చేతుల్లో పెట్టుకుని భూముల రికార్డులను ఇష్టారాజ్యంగా మార్చేశారు. ఆ ప్రభుత్వంలో వైసీపీ నాయకులు చెప్పిందల్లా చేసిన ముగ్గురు తహసీల్దార్లు, ఒక డీటీ సస్పెషన్‌కు గురయ్యారు. రెవెన్యూ శాఖలో పలువురు సిబ్బందితో పాటు ఎక్సైజ్ శాఖలోనూ కొందరు ఉద్యోగాలు కోల్పోయారు. మా రాజకీయ జీవితంలో మా కారణంగా ఇబ్బంది పడిన అధికార ఒక్కరు లేరు. ఇకపైనా ఉండబోరు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పాలన సాగుతోంది. ఏ ఒక్క భూ రికార్డులను అక్రమంగా మార్చిన దాఖలాలు లేవు. వైసీపీ ప్రభుత్వంలో యధేచ్ఛగా జరిగిన అక్రమాలను సరిదిద్ది రికార్డులను గాడిలో పెట్టడమే ప్రస్తుతం అధికారులకు పెద్ద సమస్యగా మారింది. ఫ్రీ హోల్డ్ పేరుతో పేదల భూములను అన్యాక్రాంతం చేశారు. ప్రభుత్వ భూములను ఆదాయపు పన్ను చెల్లించే వారి పేర్లతో మార్చేసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్వేపల్లి ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య, అమీర్ భాషా, కోదండరామిరెడ్డి, ఇనమడుగు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెత్త తరలింపులో అలసత్వం వద్దు

కోవూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో చెత్త తరలింపులో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు అలసత్వం లేకుండా సకాలంలో చెత్తను తరలించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పరిషత్ సీఈవో మోహన్‌రావు అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంట్లోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త రూపంలో వేరువేరుగా మీ ఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలన్నారు. వాటి ద్వారా చెత్త నుంచి సంపద కేంద్రాల్లో రైతులకు ఉపయోగపడే ఎరువును తయారు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాదరావు, తదితరులు ఉన్నారు.

బుచ్చిరెడ్డి పాళెం పట్టణ అభివృద్ధికి ప్రశాంతమ్మ పునాదులు

ప్రశాంతమ్మ కృషి ఫలితంగానే గ్రేడ్ 2 మున్సిపాలిటీ హోదా

నెల్లూరులోని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి నివాసంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్న బుచ్చి మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు

బుచ్చిరెడ్డి పాళెం పట్టణం గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మున్సిపల్ మంత్రి నారాయణ గార్లకు ధన్యవాదాలు

త్వరలో కోవూరు పంచాయతీని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయనున్నాం

స్మార్ట్ సిటీ, అమృత్ లాంటి సెంట్రల్ అర్బన్ డెవలెప్మెంట్ స్కీమ్స్ ద్వారా పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి

గ్రామాల పశువుల కాపర్లు మరియు జాలర్లు నదిలోనికి వెళ్లకుండా అప్రమత్తంగా వుండాలి: ఎమ్మెల్యే

బుచ్చి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త 2020 లో గ్రామ పంచాయతీ నుంచి నగర పంచాయతీగా అప్ గ్రేడ్ అయిన బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి కేవలం అయిదేళ్ల వ్యవధిలో గ్రేడ్ 2 మున్సిపాలిటీ హోదా దక్కడం చాలా సంతోషంగా వుందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బుచ్చిరెడ్డి పాళెం పట్టణం గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్‌అయిన సందర్భాన్ని పురస్కరించుకొని నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని విపిఆర్ నివాసంలో బుచ్చి పట్టణ మున్సిపల్ చైర్మెన్,కౌన్సిలర్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కృషి ఫలితంగానే బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి గ్రేడ్ 2 మున్సిపాలిటీ హోదా దక్కిందన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సాధారణంగా నగర పంచాయతీలు గ్రేడ్ 3 మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ అయ్యాక మాత్రమే గ్రేడ్ 2 హోదా వస్తుందని కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన 14 నెలల కాలంలో పట్టణంలో తాగునీరు, రోడ్లు, డ్రైన్లు లాంటి మౌళిక సదుపాయాల కల్పనకు ఎక్కువ నిధుల కేటాయింపు గ్రేడ్ 2 అప్ గ్రేడేషన్‌కు దోహద పడింద న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. త్వరలో కోవూరు గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయనున్నట్టు ఆమె వెల్లడించారు. గ్రేడ్2 మున్సిపాలిటీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధుల కేటాయింపు పెరుగుతుందని తద్వారా రోడ్లు తాగు నీటి సరఫరా, పార్కులు, మెరుగైన డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుకు వీలవుతుందన్నారు. స్మార్ట్ సిటీ, అమృత్ లాంటి సెంట్రల్ అర్బన్ డెవలెప్మెంట్ స్కీమ్స్ ద్వారా పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. గ్రేడ్2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిన సందర్భంగా పట్టణ జనాభా అవసరాలకు అనుగుణంగా ప్రతి విభాగంలో కేడర్ స్టెంత్ కూడా పెంచుకునే అవకాశం వుందని సౌకర్యాలతో పాటు పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగవుతా యన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద జలాలతో సోమశిల జలాశయంలో పూర్తి స్థాయి నీటి మట్టం 74 TMCలకు చేరుకుందని సోమశిల డ్యాం భద్రతను దృష్టిలో ఉంచుకొని జలాశయ అధికారులు 10 వేల క్యూసెక్కుల నీళ్లు దిగువన వున్న పెన్నా నదిలోకి వదిలారన్నారు. కోవూరు నియోజకవర్గంలోని పెన్నా నది పరివాహక గ్రామాల పశువుల కాపర్లు,జాలర్లు నదిలోనికి వెళ్లకుండా అప్రమత్తంగా వుండాలని ఆమె హెచ్చరించారు. అప్రమత్తంగా వుం టూ ఎటువంటి ఆస్థి,ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణ మున్సిపల్ చైర్మెన్ మోర్ల సుప్రజ,కమీషనర్ బాలకృష్ణ బుచ్చి పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక చొరవ కారణం గానే బుచ్చి నగర పంచాయతీ గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయిందన్నారు. ఈకార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ కోటంరెడ్డి లలి తారెడ్డి,రాచూరు సత్యనారాయణ,అందె ప్రత్యూషా, శ్రీదేవి, నగర్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, సీనియర్‌నాయకులు గుత్తా శ్రీనివాసులు, తాళ్ళ వైష్ణవి,తాళ్ల నరసింహస్వామి, వల్లూరు శ్రీనివాసులు,బెళ్ళం మల్లారెడ్డి, మోర్ల మురళీ, మైనార్టీనాయకురాలు షేక్,ఫర్వీనా,షబ్బీర్, బండ్ల కొండయ్య, చిలకా బాలకుమార్, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి పలువురు టిడిపి నాయకులున్నారు.

జెడ్పీలో మహిళా సాధికారత పై అవగాహన

- శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌ఛార్జీ సీఈవో మోహన్ రావు

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త జిల్లా నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మార్పు ద్వారా విజేతలు సాధికారతతో స్వపపరిపాలన సాధ్యంఅనే, మూడురోజుల శిక్షణ కార్యక్రమంలో మొదటిరోజు జడ్పీ సీఈఓ, జడ్పీ సీఈవో మోహన్ రావు అధ్యక్షతన కొనసాగింది ఈ కార్యక్రమానికి జిల్లా లోని ఇలా సర్పంచులు మహిళా జడ్పిటిసి సభ్యులు ఎంపీపీ అధ్యక్షులు, పాల్గొని మొదటి రోజు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపవర్మెంట్ మహిళా సాధికారత అనేది స్త్రీలు తమ జీవితాలపై నియంత్రణ కలిగి ఉండటానికి, సమాజంలో చురుకుగా పాల్గొనడానికి, నిర్ణయాధికార ప్రక్రియలలో భాగం కావడానికి అవసరమైన అవకాశాలు, వనరులు, నైపుణ్యాలను అందించడం విద్య, ఆర్థిక స్వాతంత్రం, సామాజిక సమానత్వం, ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో లింగ పక్షపాతాన్ని తొలగించి, మహిళలకు సమాన అవకాశాలను కల్పించడం. మహిళలకు నాణ్యమైన విద్యను అందించడం, అక్షరాస్యతను పెంచడం, మరియు సమాజంలో వారి హక్కులు, విధులపై అవగాహన కల్పించడం, మహిళలకు మెరుగైన జీవనోపాధి అవకాశాలు కల్పించడం, వ్యవస్థాపకతను ప్రోత్సహించడం, ఆర్థిక నిర్ణయాలలో వారిని భాగస్వాములను చేయడం. కుటుంబాలలో మరియు ప్రజా జీవితంలో మహిళలు చురుకుగా నిర్ణయాలు తీసుకోవడంలో పాల్గొనేలా చేయడం, తద్వారా బలమైన సామాజిక, రాజకీయ వ్యవస్థలను నిర్మించడం అని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది.

డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగాలు ఎంపికలు

కావలి, సెప్టెంబర్16, ప్రభాతవార్త: స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థులకు దేశంలోనే పేరు పొందిన బెంగళూరుకు చెందిన కంపెనీ టాటాటెలి కమ్యూనికేషన్ సంస్థ కళాశాలలో ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థులకు మూడు రౌండ్ల ఎంపిక పరీక్షల్లో 25 మంది విద్యార్థులు పాల్గొనగా ఫైనల్ రౌండ్ లో 8 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు కంపెనీ ప్రతినిధి డిబిఎస్ యాజమాన్యానికి తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడారు బహుళ జాతీయ కంపెనీ టాటాటెలి కమ్యూనికేషన్ వారు తమ కళాశాల విద్యార్థులను ఉద్యోగులుగా ఎంపిక చేయటం హర్షనీయమని వారి వార్షిక వేతనం 2.8 లాక్స్ ఉంటుందని వారి భవిష్యత్తు ఉజ్వల భవిష్యత్తుగా ఉండాలని ఆశిస్తూ ఉద్యోగ నియమక పత్రం అందజేసి విద్యార్థులను అభినందించారు. ఇదేవిధంగా గొప్ప బహుళ జాతి కంపెనీలను కళాశాలకు ఆహ్వానించి నూరు శాతం ఉద్యోగయోగ్యతే లక్ష్యంగా ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఇప్పిచ్చి వెళ్లే విధంగా సంస్థ పనిచేస్తుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ కళాశాల నూరు శాతం ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో విద్యార్థులు ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని టాటా టెలి కమ్యూనికేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశార ఈ కార్యక్రమంలో ఈసీఈ.హెచ్ఓడి. వేణుగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

పెన్నానదిలోకి ఎవరూ వెళ్లొద్దు

కోవూరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త : సోమశిల నుంచి అధిక మొత్తంలో పెన్నా నదికి నీరు విడుదల చేస్తున్న దృష్ట్యా పెన్నా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. కోవూరులోని పోతిరెడ్డిపాలెం ప్రాంతంలో గల పెన్నానది పరివాహక ప్రాంతాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమశిల నుంచి 35 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసినందులన ప్రస్తుత పరిస్థితుల్లో పెన్నానదిలోకి ఎవరూ వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరికైనా నీటి ప్రవాహం వలన ఇబ్బందులు ఉన్నచో వెంటనే రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పెన్నానది పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామ రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు.

బదిలీ అయిన ఎంపిడిఒ నారాయణరెడ్డికి ఘన సన్మానం

బుచ్చి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త మండలంలో ఇఒపిఆర్‌డిగా విధిని ర్వహణ చేస్తు పదోన్నతిపైన ఎంపిడిఒ అయిన నారా యణరెడ్డి ఒజిలికి బదలీ అయ్యారు.ఈ సందర్భంగా పంచాయితీ సెక్రటరీలు,కార్యాలయం సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయితీ సెక్రటరీలు మాట్లాడుతు ఇఒపిఆర్‌డిగా ,ఎంపిడిఒగా నారాయణరెడ్డి తమకు ఎన్నో సలహాలు ఇచ్చి ప్రోత్సహిం చారని వారు పేర్కున్నారు. అనంతరం ఎంపిడిఒ నారాయణరెడ్డి మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం మండలం ప్రజలు ఎంతో చైతన్య వంతులని చెప్పారు.ఈ మండలంలో పనిచేసిన కాలం తనకు ఒక ప్రత్యేక అను భూతిని కలిగించిందని అన్నారు.ఈ సంవత్సర కాలం తనకు సహకరించిన సర్పంచ్‌లకు, పంచాయితీ సెక్ర టరీలకు, కార్యాలయం సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పిపూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, ఏఒ మంజులమ్మ, హౌసింగ్ ఏఇ పెంచలయ్య,పంచాయిరాజ్ ఏఇ గోపిరెడ్డి, పంచాయితీ సెక్రటరీలు కావేరి ,మేరి,సిందూ,లక్ష్మీ, రేబాల సెక్రటరీ ఎన్‌డి జలీల్,రిటైడ్ సెక్రటరీ రమణమ్మ, సంగం మండలం సిద్దీపురం సెక్రటరీ శ్రీనివాసులురెడ్డి,ఎఎస్‌పేట సెక్రటరీ అక్బర్, నాయకులు బొర్రురాము కార్యలయం సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రాజెక్టు పనులపై ఆకస్మికంగా తనిఖీ

నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 16 ,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక మైపాడు గేటు ప్రాంతంలో జరుగుతున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రాజెక్టు పనులను మంగళ వారం ఆకస్మికంగా తనిఖీచేసి పరిశీలిం చారు.దుకాణాల ఫినిషింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. స్మార్ట్ స్ట్రీట్ బజార్ ప్రాంగణంలో పచ్చదనం, పార్కింగ్ తదితర మౌలిక వసతులు ఇతర సదుపాయాలను కల్పించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఈ.ఈ రహంతు జానీ, సిబ్బంది పాల్గొన్నారు.

బీద రవిచంద్రని కలిసిన బీసీ సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా నాయకులు

నెల్లూరుసెప్టెంబరు16,ప్రభాతవార్త-వైద్యం: ఉదయగిరి మండలం అప్పసముద్రంగ్రామంలో 29/08/2025వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన తొమ్మిది మంది చిన్నపిల్లలకు మంచి వైద్యం అందించాలని భాదితులకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా నాయకులు నాయకురాళ్లు ఎమ్మెల్సీ బిసి సంక్షేమ సంఘ ఛైర్మన్ అయినటువంటి బీదారవిచంద్ర ని జాతీయ బిసి సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులు కలవటం జరిగింది.ఈ విషయం పై జాతీయ బిసి ఛైర్మన్ బీద రవిచంద్ర వెంటనే స్పందించి సిఎం ఓఆఫీస్ వారితో మా ట్లాడి బాధిత బిడ్డలుకు న్యాయం చేస్తాం అని హామీఇవ్వడం జరిగింది. రాష్ట్రప్రధాన కార్యదర్శి విట్టపు లలితా రామ్ ,జి ల్లా అధ్యక్షుడు సమాధి శ్రీనివాస్ , జిల్లా జనరల్ సెక్రటరీ రావులపల్లి వెంకట జ్యోతి, జిల్లా అధ్యక్షురాలు దువ్వూరు అరుణ, ఉపాధ్యక్షుడు రామ్మోహన్ , ఉపాధ్యక్షుడు సోమగోపాల్, ఉపాధ్యక్షుడు ఉడతా మురళి, ఉపాధ్యక్షుడు రాజగోపాల్ సింగ్, యువజన విభాగం అధ్యక్షుడు పెయ్యల పవన్ కుమార్ పాల్గొన్నారు.

బుచ్చిలో దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

బుచ్చి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం రిజిష్టార్ ఆఫీస్ వద్ద దస్తావేజులేఖర్లు మంగళవారం ఎం.వి శేషయ్య నేతృత్వంలో పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దస్తావేజు లేకర్ల పాబోలు మల్లికార్జునబాబు, కాకు ప్రభాకర్‌రావు, చేపూరు శ్రీనివాసులు, కోలాటపు గురుప్రసాద్, కల్తోటి అనీల్‌కుమార్, జానపాటి మురళీకృష్ణ, బడుగు నరేష్,కొండా వెంకటలక్ష్మీ ప్రసాద్, రామిరెడ్డి,నెల్లూరు వాసు, చిలాకా వెంకటేశ్వర్లు, హర్షద్, అస్మత్, పడిదం వెంకట సురేష్‌బాబు తదితరులు పాల్గొని మాట్లాడారు.కార్టు ప్రైం టు 2 .0 సాఫ్ట్‌వేర్ సమస్యలు గురించి ప్రభుత్వం స్పందించాలని వారు డిమాండ్ చేశారు. గతంలో ఉన్న ప్రైవేటు అటెండెన్స్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించాలని వారుకోరారు.లోకల్ బాడీస్ దానశెటిల్ మెంట్,మార్ట్‌గేజి చేయునపుడు సంబందింత అధికారులకు వెళ్ళే ఒ.టి.పిని తీసివేయాలని అన్నారు. గిఫ్ట్ , శెటిల్‌మెంట్ దస్తావేజులకు వ్రాయించుకున్నవారు (దానగ్రహిత/దోనీ) వారు రిజిష్టారు కార్యాలయం కి రాకుండా రెప్రజెంట్‌టివ్ పోటో ఫారమ్‌తో రిజిష్టర్ అయ్యే విధానాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ ద్వారా కట్టిన రిజిస్టేషన్ చలనాలు ఏ సబ్ - రిజిస్టార్ కార్యాలయంలోనైనా చెల్లు బాటు అయ్యే వెసులుబాటు కల్పించాలని అన్నారు. పొరపాటున రిజిస్టేషన్లు ఆగిన యెడల అట్టి చలనాలు రీఫండ్ అధికారం డిస్టిక్ రిజిష్టార్ వారికి కల్పించాలన్నారు. పలు సమస్యలు పరిష్కరించాలంటు దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

శభాష్ సిఐ గారు!

- వరదలో చిక్కుకున్న వారి కోసం సాహసం - నవాబుపేట సిఐ పై సర్వత్రా ప్రశంసలు

నెల్లూరు క్రైమ్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త: పెన్నా నదికి ఆకస్మికంగా వచ్చిన వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడంలో నవాబుపేట సీఐ వేణుగోపాల్ రెడ్డి ఎంతో రిస్క్‌తో చేసిన ప్రయత్నాలకు ఉన్నతాధికారులతో పాటు స్థానికుల నుండి సర్వత్రా ప్రశంసలు అందుతున్నాయి. సోమశిల జలాశయం నుండి సోమవారం పెన్నా నదిలోకి అధికారులు నీటిని విడుదల చేశారు. అయితే జల వనరుల శాఖ అధికారులు, పెన్నా డెల్టా కమిటీ ప్రతినిధులు పెన్నా పరివాహక ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించడంలో సరైన ప్రయత్నాలు చేయలేకపోయారు. ఈ క్రమంలోనే నెల్లూరు నగరం నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ సమీపంలో 17 మంది వ్యక్తులు పెన్నా నదిలోకి వెళ్లారు. అకస్మాత్తుగా వారు ఉన్న ప్రదేశం చుట్టూ నీటి ప్రవాహం చేరుకుంది. దీంతో భయాందోళనలకు గురైన వారంతా తమ స్నేహితులకు బంధువులకు ఫోన్ల ద్వారా సమాచారం అందించారు. వారి ద్వారా సమాచారం అందుకున్న నవాబుపేట సీఐ వేణుగోపాల్ రెడ్డి తన సిబ్బందితో జాతీయ రహదారి పైన ఉన్న పెన్నా వంతెన వద్దకు చేరుకున్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది కూడా అదే సమయానికి అక్కడ చేరుకున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో వంతెన కింద ఉన్న వారిని రక్షించేందుకు అందరూ వెనకాడుతున్న సమయంలో సీఐ వేణుగోపాల్ రెడ్డి తాడు సహాయంతో వంతెన పైనుండి నదిలోకి దిగేందుకు సాహసించారు. సిబ్బంది, చుట్టూ ఉన్నవారు వద్దని వారిస్తున్నప్పటికీ కింద ఉన్న వారి ప్రాణాలను రక్షించాలనే సదుద్దేశంతో వంతెన చేపట్టు గోడకు తాడును కట్టించి, సిబ్బందిని తాడుని గట్టిగా పట్టుకోమని చెప్పి తాను తాడు ఆధారంగా నదిలోకి దిగారు. అక్కడ ఉన్న వారిని పైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. అదే సమయానికి అగ్నిమాపక శాఖ తీసుకువచ్చిన నిచ్చెనలు అందుబాటులోకి రావడంతో వాటి ద్వారా నదిలో చిక్కుకున్న తొమ్మిది మందిని సురక్షితంగా పైకి తీసుకు రాగలిగారు. మిగతా వారిని కూడా అదే క్రమంలో వంతెన పైకి తీసుకువచ్చి ప్రాణాలు రక్షించడంలో సీఐ వేణుగోపాల్ రెడ్డి సిబ్బందితో కలిసి తీవ్రంగా శ్రమించి పైకి తీసుకు రాగలిగారు. నదిలో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా ప్రాణాలతో వెలుపలికి తీసుకురావడంలో తీవ్రంగా శ్రమించిన సీఐ ప్రయత్నంపై జిల్లా ఎస్పీతో పాటు ఇతర ఉన్నతాధికారులు, స్థానికులు అభినందించారు.

పలువురిని పరామర్శించిన మాజీమంత్రి ప్రసన్న

కొడవలూరు, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త: మండలంలోని మానేగుంటపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ స్వర్గీయ పాలిచర్ల శ్రీని వాసులు రెడ్డి సతీమణి పాలిచర్ల సుదర్శనమ్మని మాజీ మంత్రి నల్ల